RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :348 బుధవారం , ఏప్రిల్ 15, 2026, పేజీలు -20 వెల :5/-

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల - మిగతా2లో



## దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. - మిగతా2లో



## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్ దే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ - మిగతా2లో



## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని ఆయన పాదయాత్ర కాదని. ఏం చేసినా - మిగతా2లో



## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 - మిగతా2లో



## సమ్మె యోచన విరమించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ పరి రక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ - మిగతా2లో



## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు - మిగతా2లో



## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి - మిగతా2లో



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క - మిగతా2లో

## 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా - మిగతా2లో

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం,కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## సమ్మె యోచన విరమించండి

-మొదటిపేజీ తరువాయి

చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పై విధంగా స్పందించారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

-మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

-మొదటిపేజీ తరువాయి

దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ. 22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు.

# అతి పెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు.

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలీ

-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
-ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు
-నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం
- డాక్టర్ కాళి ప్రసాదరావు

ఆత్మకూరు, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక):





మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెప్పాడ్ గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ కేంద్ర సభాగృహంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్య ప్రదేశాలను 'పంచతీర్థాలు'గా అభివృద్ధి చేసి చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. దేశ ప్రజలు ఆ ప్రాంతాలను సందర్శించి మహనీయుడికి నివాళులు అర్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీజేపీ పునరంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

# భద్రతమైన ప్రయాణం జీవితానికి సురక్ష

-"అరైవ్ అలైవ్" ప్రచారంలో భాగంగా రహదారి భద్రత ప్రమాణ స్వీకారం
-ఆత్మకూర్ సిఐ సంతోష్


ఆత్మకూరు, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక):






రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రహదారి భద్రత అవగాహన కార్యక్రమం రెండో రోజు ఆత్మకూరు మండలంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్, పెదాపూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, ఆత్మకూరు మండల కేంద్రంలో సిఐ సంతోష్ ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధులు కలిసి రహదారి భద్రతపై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలకు రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని అవగాహన కల్పించారు. వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎదుట "హెల్మెట్ లేకపోతే ప్రవేశం లేదు" అనే హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. హెల్మెట్ ధరించకుండా పోలీస్ స్టేషన్‌లోకి అనుమతి ఇవ్వబోమని అధికారులు తెలిపారు. ప్రజలందరూ రహదారి భద్రతను తమ బాధ్యతగా భావించి నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదాపూర్ గ్రామ సర్పంచ్ రవి, ఆత్మకూరు సర్పంచ్ తర్వాత గిరి మహేశ్వరి రాజు, పరకాల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, రేవూరి జయపాల్ రెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్, తనుగుల సందీప్, భయ్యా కుమారస్వామి, చిమ్మని దేవరాజ్, బరుపట్ల కిరీటి, కాడబోయే రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, యువకులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రజలు అభినందించారు.

# ఘనంగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) ఏప్రిల్ 14,

మొగుడుంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఘనంగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన రహదారి చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ మామిడిగి కవిత గారు, ఉప సర్పంచ్ ఏం.డి షఫీ వార్డు మెంబర్లు మరియు మాజీ ఎంపీటీసీ బి.తుకారాం గారు,మొగుడుంపల్లి మండల వీరశైవ లింగాయత్ మామిడిగి రాంశెట్టి గారు మరియు మహిళలు,గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొని పూలమాలలు వేసి ఆయన చెప్పిన గొప్ప మాటలను గుర్తుచేసుకొని,అంబేద్కర్ లాంటి గొప్ప రాజ్యాంగ రూపకర్త మన భారతదేశంలో పుట్టడం మనం చేసుకొన్నా పుణ్యమని, ఆయన అణగారిన వర్గానికి కుల,మతాలకు,దగ్గరగా పనిచేసారు అని గుర్తుచేసుకొన్నారు. అంబేద్కర్ భారతదేశ ప్రజలు ఎప్పుడు కూడా తమ యొక్క ""ఓటును కానీ విద్యను కానీ సమర్థవంతంగా ఉపయోగించు కొన్న రోజు నిజమైన స్వాతంత్ర వంతులు అవుతారు అని' ఆ నినాదంతో ప్రజలను చైతన్య వంతులుగా చేసారు అని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు టిఆర్ఎస్వి ఘన సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులను టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమంలో సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరేల్లీ వినయ్ కుమార్, ఎండి సమీర్, ఎండి సోయా, హరీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 765-DG రోడ్డు మరమత్తుల పనులు త్వరితగతిన పూర్తి చెయాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
-ఎస్పీ డీవి శ్రీనివాసరావు



మెదక్ జిల్లాప్రతినిధి(తెలంగాణ పత్రిక)14 ఏప్రిల్

రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు. అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765-DG రోడ్డు మరమ్మత్తులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.ద

## సమాజ నిర్మాతకి అశ్రునివాళి-మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక



భారత రాజ్యాంగ నిర్మాత,మహా మేధావి,సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన టీడీపీ వేములవాడ అడాహాక్ కమిటీ సభ్యులు,టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం,స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు,రక్షణ,గౌరవాన్ని కల్పించే శాశ్వత దారిదీపంగా నిలిచిందని, "విద్య పొందండి --సంఘటితమవండి --పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం అని తెలిపారు.సమాజంలో సమానత్వం, సోదరభావం, న్యాయం నెలకొల్పడమే అంబేద్కర్ గారి లక్ష్యం అని,ఆ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని మోతె రాజిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మిద్దె ప్రకాష్ పాల్గొన్నారు...

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు పాటించాలి

-రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్

కామారెడ్డి, ఏప్రిల్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు కొనసాగించాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జల బిక్షపతి లు పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడం భారతీయులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రతినిధులు మోడీగామ మహేష్, ఉస్మానియా యూనివర్సిటీ, చెన్నయ్య సుశీల్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా న్యూడెమోక్రసీ బృందం నివాళులు



కొత్తగూడెం, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొంటూ విద్యాభ్యాసం కొనసాగించారని తెలిపారు. కఠిన పరిస్థితుల్లోనూ ఉన్నత విద్యను పూర్తి చేసి విదేశాల్లో డాక్టరేట్లు పొందారని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం "మూక్ నాయక్", "బహిష్కృత భారత్" పత్రికలను నిర్వహించి చైతన్యం కల్పించారని, దళితులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం పోరాడారని గుర్తుచేశారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర అపారమని అన్నారు. అంబేద్కర్ కృషి వల్లనే వెనుకబడిన వర్గాలు అన్ని రంగాల్లో ఎదిగే అవకాశాలు పొందాయని, ఆయన ఆశయాలను కొనసాగించడం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ నరేష్, దమరుకేష్, రోహిత్, సాయి, మనస్వి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

-గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్

ఆత్మకూరు, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశ ప్రజలకు ఆదర్శమని తెలిపారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ దేశానికి గొప్ప మార్గదర్శకత్వం అందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం నెలకొనేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వంగాల భవన్ రెడ్డి, రేవూరి సుధాకర్ రెడ్డి , రేవూరి ప్రవీణ్ రెడ్డి , సాగర్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి



ఇల్లంతకుంట, ఏప్రిల్,14 తెలంగాణ పత్రిక

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఎం. రాజు , పాలకవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి బోధనలు సమాజానికి దారిదీపమని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తడకపెల్లి భూమయ్య, ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన రఘు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

– డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ I 135వ జయంతిని ఘనంగా నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్

కామారెడ్డి , ఏప్రిల్ 14 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అంబేద్కర్ అందరివాడుప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కామారెడ్డిజిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారము జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణచారి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అనే అన్నారు . మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్,



జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి ,జిల్లా మాజీ అధ్యక్షుడు బోక్కల వేణు, రాజు రావు, రాజేష్, కాషా గౌడ్, చాట్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా సాగిన అంబేద్కర్ జయంతి వేడుకలు

-వల్బాపూర్ లో అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ..

-హాజరైన పలువురు మండల నాయకులు..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ కూడల్ల వద్ద, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ, టెంకాయలు కొడుతూ, పేదలకు స్వీట్లు, పండ్లు పంచుతూ ఘనంగా జరుపుకున్నారు. వీణవంక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండపాక, ఎల్బాక, గంగారం, రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కేక్ కట్ చేసి, సీట్లు పంచుతూ, ఘనంగా జరుపుకున్నారు. వల్బాపూర్ గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తూ, జయంతి ఉత్సవాలను అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్, బహుజనుల బాంధవుడు, పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు, ప్రపంచ దేశాల హర్షించే మేధావి, రాజ్యాంగ నిర్మాణం చేపట్టి, దేశంలోని పౌరులకు కుల, మతాలకతీతంగా రిజర్వేషన్ కల్పిస్తూ, పేద, ధనిక అని తేడా లేకుండా, ప్రజాస్వామ్య దేశంలో రాజకీయరంగంలో, విద్యా, ఉపాధి రంగాలలో, కుల వివక్ష లేకుండా రిజర్వేషన్లతో కులాలలో సమన్యాయం కల్పిస్తూ, పేద ప్రజల పాలిట మహాత్ముడై నిలిచిన మహా మేధావి డాక్టర్ అంబేద్కర్ అని అంబేద్కర్ ను కొనియాడారు. దేశంలోని రాచరిక వ్యవస్థ రూపుమాపుతూ,నిమ్న జాతులను ఉదరత కల్పిస్తూ, సమాజంలో ఉనికిని తెలియజేసే, చట్టబద్ధమైన హక్కును కల్పిస్తూ, పేదలకు వరంగా హక్కులు మర్చి, ఆర్థికంగా, సామాజికంగా సమాజంలో ఉనికిని చాటుతూ సమానత్వంతో సమన్యాయంతో సగర్వంగా జీవించడానికి కారణం అంబేద్కర్ చలవేనని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, ఎన్నికల నిర్వహణలో, కులాలకు రిజర్వేషన్ సర్దుబాటు చేస్తూ, రాజకీయాల్లో కూడా మహిళలకు, పురుషులకు సమన్యాయాన్ని చేస్తూ, సబ్బండ వర్గాలకు సమరభేరిగా వర్ధిల్లుతున్నారన్నారు. అణగారిన వర్గాల్లో పుట్టి పెరిగిన అంబేద్కర్, రాజ్యాంగాన్ని రచించి, దేశంలోని ప్రతి పౌరుని హక్కులు, విధులు తెలియపరుస్తూ, నిశ్శబ్ద నిఘంటువుగా మరి,ప్రపంచ దేశాలు హర్షించే స్థాయికి ఎదిగి, ఈనాడు పేదల జీవితాల్లో అజ్ఞానాన్ని తొలగిస్తూ, జ్ఞాన దీపమై వెలుగులు విరజిమ్ముతూ ప్రపంచాన్ని శాసించే స్థాయికి పేద జీవులను తీసుకువచ్చారన్నారు. ఈ జయంతి ఉత్సవాలలో వీణవంక గ్రామ సర్పంచులు దాసరపు సరోజన–రాజేంద్రప్రసాద్, గజ్జేల మొగులయ్య, అందే శ్రీమతి – కుమార్,ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, వార్డు







సభ్యులు దాసరపు కొమురయ్య, రాధాకృష్ణ, కృష్ణ చైతన్య, దాసరపు అశోక్, నీల జంపయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పులి ప్రకాష్, పర్లపెల్లి తిరుపతి, మధునయ్య, శ్రీనివాస్, వేల్పుల కుమార్, కండే మహేందర్, అరుణ్, ఈదునూరి కుమార్, రాసపల్లి కుమార్, దూడపాక రాజు, మహంకాళి శ్రీనివాస్, అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

-బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 14( తెలంగాణ పత్రిక).

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వీణవంక మండలం లో కొండపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన అనంతరం వీణవంక బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదల పాలిట ఆశాజ్యోతి అభాగ్యుల పాలిట భవిష్యత్ క్రాంతి అసమానాతాలని చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క కుల మత వర్గ వైశ్యములు లేని జాతి కోసం అహర్నియాలు శ్రమించిన దర్శనీకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి దళితుడి పుస్తకంలో ఆయన అక్షరం భారత జాతికి దిక్కూచిగా నిలిచి కోట్లమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత పాలన దక్షకుడు అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పథకాలను రెప్ప రెప్పలాడించిన ధన్యజీవి అంబేద్కర్ రాజ్యాంగం రచించిన గొప్ప దేశభక్తుడు దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే అని వారి జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక సర్పంచ్ దాట్ల వీరాస్వామి,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,



ఉడుత కుమార్, మారం తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి, అప్పని కొమురయ్య, బాలగోపాల్, నాగుల శీను, బొంగోని ఎల్లగౌడ్, వరుకోలు రాజు, కర్ర రమణారెడ్డి, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసిన ప్రజలు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 14)

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99వ రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మందలపల్లి ప్రధాన సెంటర్లో గల విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, పాల్వంచ డీఎస్పీ సతీష్, సి.ఐ నాగరాజు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని, రాజ్యాంగం కు ఉన్న విలువ, ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన ట్రాఫిక్ నియమాలు, డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు, రైడింగ్ చేసేటప్పుడు



హెల్మెట్, వాహనం నడిపే వారు లైసెన్స్, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు కలిగివుండాలి, ప్రతీ నెల, సంవత్సరంలో జరుగుతున్న ప్రమాదాల సంఖ్య ఆందోళన కల్గిస్తుంది అని, చాలా మంది ప్రాణాలు కోల్పోయి, వికలాంగులు అవుతున్నారు అని, మానవ తప్పిదాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారు ప్రమాదాలు జరుగు స్థలంలో సైన్ బోర్డ్ తదితర రోడ్డు భద్రతకు సంబంధించినవి మందలపల్లి ప్రధాన సెంటర్లో ఏర్పాట్లు చేయనున్నట్లు ఎస్.ఐ చెప్పారు. అంబేద్కర్ సంఘ బాధ్యులు ఎమ్మెల్యే జారేకు కమ్యూనిటీ హాల్ నిర్మాణ ప్రతిపాదనతో కూడిన మెమోరాండం



ఇచ్చారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాలలు వేసిన ముఖ్యులు, జెండా ఆవిష్కరణ చేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరిచే పోలీసు శాఖ వారు ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్, ఎం.ఇ.వో, చిన్నశెట్టి యుగంధర్, సత్యనారాయణ, పగడాల రాంబాబు, పర్వతనేని వరప్రసాద్, వాసం శ్రీను, దారా నాగేశ్వరరావు, టి.సత్యనారాయణ, మందలపల్లి ఉప సర్పంచ్ చింతలపాటి మురళి, దమ్మపేట వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బత్తుల సాయి

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్





-సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం.
-ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్ధంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, "ఒక వ్యక్తి -- ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్" ( అరైవ్-అలైవ్ ) కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి





-అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలు.
-డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14

రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి చేశాడని తెలిపారు. చిన్న వయసులోనే కుల వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ కుల వ్యవస్థ నిర్మూలన తోనే వివక్ష అంతమై ఆత్మ గౌరవంతో జీవిస్తారని అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలని చెబితే అదే రాజ్యాంగం ద్వారా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పరిపాలిస్తున్న పాలకులు ప్రజల హక్కులు అవకాశాలను హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం రాజ్యాంగ విలువలపై తీవ్రమైన దాడి జరుగుతుందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన ఫెడరల్ విధానం లౌకిక ప్రజాస్వామ్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వతంత్ర న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకొచ్చి అధ్యక్ష తరహా పరిపాలన కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంస్థలు లేకుండా చేసి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావడం తక్షణ అవసరమని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీనివాస్ మంద నాగకృష్ణ నాయకులు లింగయ్య వై వెంకటేశ్వర్లు రజిత బాలకృష్ణ రఘు నసూర్ రుహీనా సలీం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం




తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి)ఏప్రిల్ 14,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, డీజీపీ మరియు చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు మరియు జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, పట్టణ యస్ ఐ వినయ్ కుమార్, కోహీర్ యస్ ఐ నరేష్, చిరగ్పల్లి యస్ ఐ రాజేందర్ రెడ్డి, యస్ ఐ జగదీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో అంబేద్కర్ సంఘ నాయకులు సభ్యులు, విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఎంపీ గారు మాట్లాడుతూ అందరూ రోడ్ నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి ప్రజలందరితో రోడ్డు నియమాలు మరియు పౌరుల బాధ్యతలతో కూడిన ప్రతిజ్ఞ పోస్టర్ విడుదల చేశారు.

# మల్లారెడ్డిపల్లి లో ఘనంగా సాగిన అంబేద్కర్ జయంతి వేడుకలు



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 14( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం భారత రాజ్యాంగ రూపకర్త, మహానుభావుడు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఆయన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత గురించి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, అందరికీ సమాన హక్కులు కల్పించే దిశగా ఆయన చూపిన మార్గంలో ముందు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోలిపాక రజిత- శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ అర్సం శ్రీనివాస్, మోరే వసంత శ్రీనివాస్, కనకం సుజాత-కృష్ణ, కర్రే నాని, తడి గొప్పుల భవాని-కుమారస్వామి, కిన్నెర మల్లేష్ ,గంధం ప్రశాంత్, యువకులు వివిధ సంఘాల నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం బాబా సాహెబ్ డా.అంబేద్కర్‌గారి జీవితం స్ఫూర్తిదాయకం

-ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి



తెలంగాణ పత్రిక సూర్యాపేట ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డా.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఖమ్మం క్రాస్ రోడ్డు లో గల వారివిగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్ గారికే దక్కుతుందని, అంబేద్కర్ గారు రాసినటువంటి రాజ్యాంగం వలనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలిపారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమనిఅన్నారు. ప్రియతమ నాయకులు పేదవాడైన గుడిపాటి నరసయ్య ని తుంగతుర్తి లో జెడ్పిటిసి చేసిన ఘనత దిగవంతనేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కే దక్కింది అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సీట్లు రావాలంటే గాంధీభవన్ మెట్లు కూడా తెలియని గుడిపాటి నరసయ్య వ్యక్తికి ఇంటికి నేరుగా బీఫామ్ ఇచ్చిన ఘనత కూడా దివంగనేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కే దక్కింది అని గుర్తు చేసారు..సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు 46% శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. దివంగత నాయకులు, మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జనరల్ స్థానలలో ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ బిడ్డలను నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత దామోదర్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు.

## దమ్మపేటలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 14



దమ్మపేట:- అంబేద్కర్ అత్యంత ఉన్నతమైన వ్యక్తిత్వం గలవాడని, సామాజికంగా అణచివేతకు గురైన తరగతులకు రాజ్యాంగంలో ఎన్నో అనుకూలమైన విధానాలను పొందుపరిచి అనగారిన వర్గాలకు అందించారని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి మంగళవారం స్థానిక హమాలీ అడ్డ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత లక్ష్యాలైన కుల నిర్మూలన, ఆర్థిక సామాజిక సమానత్వం సాధించడానికి ఐక్య ఉద్యమాలతో కార్యాచరణకు పూనుకోవడమే ఆ మహనీయుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ బి రాము కోడూరి కృష్ణ నరసింహారావు కొర్రాజులు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక

ఈ నెల 14 వ తేదీ నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు, పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ, అగ్ని ప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగ నిండిన గదుల్లో నుంచి బయట పడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాకా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు



తెలంగాణ పత్రిక, సూర్యాపేట, ఏప్రిల్ 14

చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి గ్రామంలో హాకా ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి గారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను, దళారులను నమ్మి అమ్మవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో గుంపుల తిరుమలగిరి గ్రామ సర్పంచ్ నాగయ్య,ఉప సర్పంచ్ వెంకటరెడ్డి మార్కెట్ డైరెక్టర్ నర్సింహ చారి,అబ్దుల్ కరీం, పట్టణ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎలుగురి వీరయ్య గౌడ్, పందిరి మల్లేష్ గౌడ్, గార్లపాటి వెంకటరెడ్డి మరియు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడ ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తి చెయ్యాలి సర్పంచ్ :పోరిక సరిత



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 14:

కోయగూడ గ్రామ పంచాయతి లో మొదటి విడుతలో మంజూరు అయినా ఇందిరమ్మ ఇండ్లని జూన్ 2 వరకు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చెయ్యాలని లబ్ధిదారులతో సర్పంచ్ పోరిక సరిత అన్నారు. ఆవుల సమ్మక్క ఇల్లు ఆధార్ తప్పు గా ఉన్నందున కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లి సమస్య ని వివరించడం జరిగింది, 1 వారం రోజులలో సమస్య పరిష్కారం చేస్తారని చెప్పారు, ఇ వారం లో కాకుంటే మళ్ళీ కలెక్టర్ ని కలిసి ఆ సమస్య ని కూడ పరిష్కారం చేసే విదంగా చేస్తానని సర్పంచ్ అన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి గురించి పంచాయతీ రాజ్ శాఖ సీతక్క ని కూడ కలిసి ఇ ఇందిరమ్మ రెండవ విడుతలో 25 ఇల్లు మంజూరు చేసే విధంగా కలస్తానని లబ్ధిదారులతో చెప్పారు.

# డా. బాబా సాహెబ్ అంబేద్కర్

## 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ శిల్పి, మహానీయ నాయకుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం సాధనలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. సమానత్వం, విద్య, హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యతో ముందుకు సాగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఐదుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎం. షాలెం రాజు తో పాటు ఎం. వెంకటేశ్వరరావు (ఎస్ ఓ టు జిఎం కన్వీనర్), రీ కె. సూర్యనారాయణ రాజు (ఏరియా ఇంజినీర్),బి. అనంత రామయ్య (అడిషనల్ మేనేజర్, బిసి ఒ ఓ బి సి ఉద్యోగుల సంఘం), పీవి.కే. 5 మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కలవల చంద్రశేఖర్ ( ఎస్సీ ఉద్యోగుల లైజన్ ఆఫీసర్), భుక్య రామదాస్ (ఎస్టి ఉద్యోగుల లైజన్ ఆఫీసర్), అజ్మీరా శ్రీనివాస్ (ఎస్సీ --ఈ ఎం ఎస్ టి, ఉద్యోగుల సంక్షేమ సంఘం), ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ఎం.డి. రజాక్ (వైస్ ప్రెసిడెంట్, ఐ ఎన్ టి యు సి),ఏ. ఉపేందర్ బాబు (జనరల్ సెక్రటరీ),అంతోటి నాగేశ్వరరావు (జనరల్ సెక్రటరీ, ఎస్టి /ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం), సిహెచ్ నాగరాజు, బి. వెంకట స్వామి ( ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం),బి. సాయి పవన్ ( ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం), సాకినాల సమ్మయ్య (బీసీ ఒ ఓ బి సిఉద్యోగుల సంఘం), పొనగంటి అంకూష్ ( ఎస్సీ సంక్షేమ సంఘం) తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సంఘ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచం ఖ్యాతి భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని

## రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్













-135వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథి డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు.
-విశిష్ట అతిథి డైరక్టర్ (పిఢపి) కే. వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14

మంగళవారం సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ఢ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు విశిష్ట అతిథిగా డైరక్టర్ (పిఢపి) కే.వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు 135వ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు, దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్ధేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని, ఆయన ఆశయాలను పాటిస్తూ, మన ముందు తరాలకు కూడా ఆయన ఆశయాలను తెలియజేయాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షత కు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను, అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదే విధంగా మన సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ మార్గనిర్దేశంలో మనం నూతన బొగ్గు గనులను ప్రారంభించుకుంటున్నాం అని అదే విధముగా మనమందరం కలసికట్టు గా పని చేస్తూ సంస్థకి 2026-27 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ని ఉత్పత్తి చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని, పూర్తిస్థాయి పని గంటలు సద్వినియోగం చేసుకోని, మన యంత్రాలను పూర్తి సమయం వినియోగిస్తే మనం 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రతి కార్మికుడు, అధికారి "ఇది నా కంపెనీ! దీన్ని నేను కాపాడుకోవాలి" అనే పట్టుదలతో, ఆలోచనతో ముందుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించచడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ఢ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు డైరక్టర్ ( ఈఎం) ఎం.తిరుమల రావు, డైరక్టర్ (పిఢపి) కే.వెంకటేశ్వర్లు తో పాటు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే.కమలాకర్, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, సింగరేణి ఎస్సి /ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి /ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి.కృష్ణ మూర్తి, డిజిఎం (పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, సివిల్, పర్సనల్, ఈఢఎం, సెక్యూరిటీ ఇతర అధికారులు ఎస్సి ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు తెలిపిన
-మాజీ ఎమ్మెల్యే తిప్పన, యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 14:(తెలంగాణ పత్రిక):-

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి దళిత సంఘాల నేతలతో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని వీధుల గుండా భారీ ర్యాలీ తీశారు. జై భీమ్.-జై భీమ్. జై భారత్-జై తెలంగాణ నినాదాలతో పుర వీధులు దద్దరిల్లాయి. అనంతరం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి, చర్చి రోడ్డు, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి తో కలిసి పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అందించిన సేవలను ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే



కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిందని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యత క్రమంలో అమలుపరచిన ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. దళితుల అభివృద్ధికోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం నేటికీ మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు కేసీఆర్ సర్కార్ పావలా వడ్డీకే రుణాలను అందించిందన్నారు. మార్కెట్ కమిటీల్లో కాంట్రాక్టు పనుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించిందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ప్రభుత్వం విదేశీ విద్యనందిస్తున్నదన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా కుల రహిత సమాజానికి బాటలు వేసేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల పక్షపాతి అన్నారు. హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ అవిష్కరించిందన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టిందన్నారు. కేసీఆర్ సర్కార్ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని పేర్కొన్నారు.సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు.యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం,విద్య,స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు



కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు, పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా తెలుసుకోవాలని అన్నారు.డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, కౌన్సిలర్ లు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని మాపకశాఖ నియమాలు పాటిస్తూ.. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సూచించారు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 14:

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డులో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి.హోటళ్లలో అగ్నిమాపక పరికరాలు అన్ని వేళలా పని చేసేలా ఉంచాలని, ప్రతి అంతస్తులో మెట్ల ద్వారాలు, అగ్నిమాపక పరికరాల స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలని తెలిపారు. ఎయిర్ కండిషనర్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని వాటిని ఆటోమేటిక్ డిటెక్టివ్ సిస్టంకు అనుసంధానం చేయాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, స్విచ్ లు, ఇతర పరికరాలు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని ఏమైనా లోపాలు



ఉంటే సరి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది అందరికీ హోటల్ ఎక్విప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అగ్నిప్రమాద లాంటి అత్యవసర సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యంగా ఎల్పిజి, సిలిండర్లో ఇతర వస్తువులు భద్రపరిచే చోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హోటల్లో బస చేసే ముందు అని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి గారు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

-జిల్లా కలెక్టర్.



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 14:

అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమశీ అర్రైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవంలోమాజీ యం.యల్.ఏ పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపతో మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు.మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంమాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ఈ పరాభవనామ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, డా. సత్యనారాయణ, అంబాజీపేట గ్రామ నాయకులు కొమురవెల్లి నార గౌడ్, సుంకరి చంద్ర గౌడ్, కొమురవెల్లి మల్లేష్ గౌడ్, సుంకరి ఏళ్ళ గౌడ్, సుంకరి స్వామి గౌడ్, సాన మోహన్, రాజ్ కుమార్, తాళ్ల ఈశ్వర్, సుంకరి నాగరాజు, సుంకరి ప్రభు గౌడ్, కొమురవెల్లి బన్నీ, విఠల్, నర్సింలు, మండల ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



దేవరుప్పుల, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల తహసీల్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అశ్పాక్ అహ్మద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఏ ఎస్ ఓ మనోజ్, జూనియర్ అసిస్టెంట్స్ నరేందర్, శారద, జి పి ఓ లు కృష్ణ, శ్రీధర్, రాములు, వెంకటేష్, యాకయ్య, రాజా, రమేష్, రాఘవరెడ్డి,అజీముద్దిన్, జయశ్రీ, భాగ్యలక్ష్మి, అనూష, రికార్డు అసిస్టెంట్ మంజుల, రాజు, అటెండర్లు యాకయ్య, అక్బర్, రేణుక, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి సందర్భంగా మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ముత్తిగళ్ల రామచందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆలు పెరగని పోరాటం చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన అడుగుజాడలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తిగల రామచంద్రం, సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ హేమ భాను ప్రసాద్ ,మాజీ సర్పంచ్లు శ్రీమన్నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్సై నారాయణ గౌడ్, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెపోచయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, మాల మహానాడు వ్యవస్థాపకులు బొమ్మరబోయిన మైసయ్య, దొంత దుర్గపతి, కర్నే సాయిలు, చెట్లపల్లి యాదగిరి, సడిమెల నారాయణ, ఎరుకల గంగ, ఎండి. జహంగీర్, ఉడుత శ్రీమన్, ఎండి జావిద్, నాగరాజు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో 135వ అంబేద్కర్ జయంతి



చేగుంట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక )

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామం లో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తూ ఒక ఓటు హక్కుతో భారత దేశ ప్రజలందరినీ ఒకటి గా చేసిన గొప్ప మహనీయులు ప్రజా సంక్షేమం కోసం రాసిన రాజ్యాంగం ఒక భారతదేశ పౌరులందరికీ సమానమే అని తెలియజేసిన నాయకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పడడానికి రాసిన రాజ్యాంగంలో చిన్నచిన్న రాష్ట్రాలు ఏర్పాటు కోసం పొందుపరిచిన చట్ట ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది అనేక రకమైన దళిత బడుగు బలహీన వర్గాల కోసం భవిష్యత్తు తరాల కోసం అయనా గురించి ఎంత చెప్పినా ఆయన గురించి ఆయన రాసిన రాజ్యాంగం గురించి ఎంతో గొప్ప నాయకుడు అంబేద్కర్ ఆశలు కొనసాగించాలని ప్రతి బహుజన బిడ్డపై ఉందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రామ్ రెడ్డి ఉప్ప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్.కార్యదర్శి. చంద్రశేఖర్ వార్డ్ సభ్యులు. శ్యామల. మణెమ్మ. నవీన్. రాజు. లక్ష్మి.నవీన్. మరియు.రాజు. కనకయ్య.శేఖర్.బాబు. రాములు. యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు క్రమశిక్షణ మార్గం

-ఎస్ఐ టివిఆర్ సూరి



మంగపేట,ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో ఎస్ఐ టివిఆర్ సూరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు, ప్రజలు రహదారి నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. పెరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ అందరితో కలిసి రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని మరియు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. రహదారి నిబంధనలు పాటించడం వల్ల ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం

-ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి.
-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 14:





డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వనలతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన... ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎమ్మెల్యే బిఎల్ఆర్, డి సి సి పున్నా కైలాష్,





మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 14:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా,, బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు..ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే.వేముల వీరేశం. డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించి.. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నాయకులు, సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో న్యాయ భోజ్ - సహా పంక్తి భోజనాలులి చేయడం జరిగింది. అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసారు. అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి మీ అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుంది. దళితులు, గిరిజనులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. ఆయన బాటలోనే నడుస్తూ, ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది అని అన్నారు. చదువుకో,వ్యవస్థీకృతం అవ్వు, పోరాడు అన్న బాబాసాహెబ్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలి. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అందులో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్టంలో విద్యకు పెద్ద పీఠ వేస్తుంది అని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు మరియు, సన్నబియ్యం, ఇతర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా మా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. చివరగా, దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలన్నా, సామాజిక అసమానతలు తొలగిపోవాలన్నా అంబేద్కర్ సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలు. ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. ఇలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల, రాజకీయ పార్టీలకి అతీతంగా అందరం ఐకమత్యం తో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మిర్యాలగూడ నియోజకవర్గ అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మంగపేట,ఏప్రిల్,14 తెలంగాణ పత్రిక)



తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండల కమిటీ అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి మరియు ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం నేతృత్వంలో మంగపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంగపేట ఎస్సై అధికారులు టి.వి.ఆర్. సూరి సెకండ్ ఎస్ఐ శ్రీకాంత్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అనంతరం తీపి వేడుక నిర్వహించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో టి.వి.ఆర్. సూరి జయంతి ఉద్దేశించి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు కూడా అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవాలని, అంబేద్కర్ మార్గంలో పయనిస్తూ యువత ఉన్నత చదువులు చదువుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం ర్యాంకులే ప్రధానం కాదని, జీవితాన్ని ఉన్నతంగా కొనసాగించాలని, చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకూడదని హితవు పలికారు. ఉన్నత చదువులు చదువుకొని, చట్టాలు తెలుసుకొని న్యాయంగా, ధర్మంగా జీవించాలని మంచి సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి యేసుపాదం, మండల విద్యాశాఖ అధికారి మేనక, అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగెర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, మంగపేట అంబేద్కర్ విగ్రహ దాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, భద్రాచలం దేవస్థాన పాలకమండలి సభ్యులు పూజారి సురేందర్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తోట రమేష్, ఎరంరంగాని సురేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, విభాగం అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, సామాజిక మాధ్యమాల జిల్లా బాధ్యులు కర్రి నాగేంద్ర బాబు, మైనారిటీ నాయకులు హదయాతుల్లా, సీనియర్ నాయకులు కొమరగిరి కేశవరావు, చాదా మల్లయ్య, శానం సతీష్, మాలమహానాడు మండల అధ్యక్షులు మైప లాలయ్య, మహిళా నాయకురాలు కాట సుగుణ, మండల అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి ఎల్లన్న, బోడ బొర్రయ్య, కప్ప ముకుందాం, బూర్గుల సతీష్, రవి, గాజర్ల రాజు, బసరికాని నాగార్జున, మెడిపెల్లి శేషి, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్ మరియు జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై అంబేద్కర్ సేవలను స్మరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్థాపించిన మహానేతగా ఆయనను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, విద్య మరియు చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమన్న, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పౌల్ట్రీ ఫాం దగ్ధం... లక్షల్లో నష్టం

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం వద్దెకొత్తపల్లి గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పౌల్ట్రీ ఫాం పూర్తిగా కాలిపోయి లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన పల్లపు సమ్మయ్యకు చెందిన పౌల్ట్రీ ఫాంలో ఈ ఘటన చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం ఉదయం సమయంలో ఫాంలో విద్యుత్ లైన్లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దాంతో ఫాంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు, పరికరాలకు మంటలు అంటుకుని క్షణాల్లోనే మంటలు వ్యాపించాయి. కొద్ది సేపట్లోనే పౌల్ట్రీ షెడ్ మొత్తం మంటల్లో కాలి బూడిదైంది. మంటలు చెలరేగుతున్నట్టు గమనించిన సమీపంలోని రైతులు, గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు.అక్కడ ఉన్న స్థానికుల వల్ల కూడా కాకపోవడంతో ఫైర్ ఇంజన్ నీ కూడా పిలిచారు. అయితే ఫైర్ ఇంజన్ వొచ్చే లోపే మంటలు తీవ్రంగా వ్యాపించడం వల్ల ఫాం లోపల ఉన్న సామగ్రి, పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో పౌల్ట్రీ ఫాం నిర్మాణ సామగ్రితో పాటు పలు పరికరాలు కాలిపోవడంతో యజమాని పల్లపు సమ్మయ్యకు విద్యుతు షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో పౌల్ట్రీ ఫాం యజమాని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇలాంటి ప్రమాదాల్లో నష్టపోయిన రైతులు, పౌల్ట్రీ ఫాం యజమానులకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# కోటగిరిలో ఘనంగా భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

**-మాల మహానాడు సంఘం డివిజన్ మండల అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.

కోటగిరి మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మాల మహానాడు అధ్యక్షులు బ్యాగరి రాములు డివిజన్ అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి చిత్రపటానికిని స్థానిక సర్పంచ్ ఏం సి చైర్మన్ హనుమంతు ఎస్సై సునీల్ వివిధ గ్రామాల సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ హనుమంతు డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం మాట్లాడుతూ.... భారతరత్న భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా మండల ప్రజలకు వివిధ కుల సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అని కొనియాడారు. ఆయన ప్రపంచంలో మేధావి ఆడపడుచులకు సమాన హక్కులను కల్పించిన గొప్ప మేధావి అని అన్నారు. యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ప్రపంచ దేశాలను తిరుగుతూ వివిధ డిగ్రీలను పూర్తి చేసి భారత రాజ్యాంగాన్ని రాసిన మహా గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఆయన రాజ్యాంగం రాయడం వల్లనే నేటి ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాలను అభివృద్ధి చేస్తూ ఆయన చూపించిన మార్గంలోని పరిపాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువకులందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బర్ల మధుకర్ పుప్పాల గంగారం ఎస్సై సునీల్ ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాజీ ఎంపీటీసీలు కొట్టం మనోహర్ సలీం మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ సొసైటీ మాజీ చైర్మన్ కూచి సిద్దు సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ ఎంఏ. హకీమ్ తోట శ్రీకాంత్ ఆనంద్ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరామ్ బాన్సువాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కోనేరు శశాంక్ మండల అధ్యక్షులు వేముల నవీన్ పొతంగల్ బిజెపి నాయకులు పబ్బ శేఖర్ ప్రకాష్ పటేల్ బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు మిర్జాపూర్ చిన్న సాయన్న కోటగిరి అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు ఉపాధ్యక్షులు పాల గంగారం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి పుప్పల సైదయ్య మోరే జీవన్ మారుతి శివశంకర్ ఇందురు నాగేందర్ సాయిలు రవి సాయి జల్లపల్లి రాములు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దావులయ్య కన్నం శ్రీనివాస్ శ్రీకాంత్ నవీన్ గాయక్వాడ్ రాము హసుగుల రవి వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 14:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇటికల జాన్ రెడ్డి, నాగరాజు, మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితనం వంటి ఎన్నో అవమానాలు ఎదుర్కొని భవిష్యత్తులో నా జాతి బిడ్డలకు ఇలాంటి జరగవద్దని తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి, ఐతేగోని సైదులు, భూ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి, నల్లబోతు సైదులు, వెంకన్న, రమేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.




# అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానంచేయటం సంతోషకరం



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట, ఏప్రిల్ 14

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, నాయకులు ముస్తాల కిషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తో పాటు పల్స వెంకన్న, 3 వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, నాయకులు ముస్తాల కిషన్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, జ్యోతి కరుణాకర్,విష్ణు స్వరూప్, పిడమర్తి కళ్యాణ్, గ్యార శ్రీను,గౌస్, ద్రైద కృష్ణ, పిట్టల నర్సి, మీసాల వెంకన్న, నిమ్మల వెంకన్న, వల్దాస్ కిరణ్, బొజ్జ ఉపేందర్, కమల్, సందీప్, రమేష్, కౌన్సిలర్ పోతరాజు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు నేటి యువత స్ఫూర్తిగా నిలవాలి

**-బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

దేవరుప్పుల, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):



రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత స్ఫూర్తిగా నిలవాలని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేవరుప్పుల చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తి అజరామరం గా నిలిచిందని, ఆయన స్ఫూర్తి స్ఫూర్తి చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు అని కొనియాడారు. పీడిత ప్రజల పక్షాన పోరాడిన విశ్వమానవుడు అని ఆయన అన్నారు. అంబేద్కర్ సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు అని తెలిపారు. భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అని, ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేరేలా చేసిన దార్శనికుడు అని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే బీఆర్ఎస్ పాలన సాగిందని,భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు జోగు సోమనర్సయ్య, ఏల సుందర్, సుడిగెల హనుమంతు, తాటి పెల్లి మహేష్, జెరిపోతుల సాయిలు, నవీన్ నాయక్, పరుశరాములు, మహేష్, సామ్రాట్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-పూలమాలలు వేసిన పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**

ఆత్మకూరు, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక):



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమాన హక్కులు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు



తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 14.

ఏప్రిల్ ,మే నెలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని వీటి నివారణకై మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరు అప్రమత్తతతో వ్యవహరించాలని పినపాక మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ఒక నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసిన కారణంగా వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది... కావున ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజల్లో అగ్ని ప్రమాదాల నివారణలపై చైతన్యం పెంచడం ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు .చిన్న జాగ్రత్తలతో పెద్ద అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చుని, గ్రామాల్లోని ప్రజలు తమ గృహాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, గ్యాస్ లీకేజీని అరికట్టటం వంటి తగు జాగ్రత్తలతో వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 కి చరవాణి ద్వారా సమాచారం అందిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించి, ఆస్తి నష్టం ,ప్రాణష్టం జరగకుండా కాపాడే వీలు ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది వెంకటాద్రి, చందు, రామానాయుడు, ఉదయ్ తేజ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



ముధోల్: 14ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అష్ట సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అష్ట గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్,ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య, మాజీ సర్పంచ్ లు నల్ల సుకన్య రమేష్,కండెల అశోక్, వార్డు సభ్యులు చిన్నన్న, జ్యోతి దయాకర్, గడ్డం వినోద్,ఎడ్ల మిద్దె ప్రమీల సురేష్,సంతోష్, గ్రామ పెద్దలు రాజేశ్వర్, బ్యాగరి రాజన్న, ఎడ్ల సురేష్, పిప్పర విజయ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి 54 వ వర్ధంతి

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.



బీర్కూర్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిభాపూలే పాఠశాలలో పి డి ఎస్ యు వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వ. వర్ధంతిని పిడిఎస్యు (ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతు ఉస్మానియా యూనివర్సిటీ లోని విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన విప్లవ వీరుడు కామ్రేడ్ జార్జిరెడ్డి. యూనివర్సిటీ లో దోపిడీ పెత్తందరులు, మతోన్మాద్దులు చేసేటటువంటి అరాచకాలను అడ్డుకున్నటువంటి నాయకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి.. నిరంతరం విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు యూనివర్సిటీ ఎమ్మెసి ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన అరుదైనా విద్యార్థి జార్జి రెడ్డి... విద్యార్థుల ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో గెలుపొందిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి అని, అలాటి నాయకుడు ఉంటే మతోన్మాదులకు ఎంతమేరకైనా ముప్పెనని భ్రమపడి, బయపడి జార్జి ని చంపాలని ఎన్నో సార్లు హతమార్చడానికి దాడులు నిర్వహించిన మతోన్మాద గుండాలకు సింహాస్వప్నం అయినాడు కామ్రేడ్ జార్జి రెడ్డి... అనుకున్న పథకం ప్రకారమే క్యాంపాస్ లో ఎవ్వరు లేని సమయంలో మతోన్మాదులు దాడి చేసి 1972 ఏప్రిల్ 14 న హతమార్చడం జరిగింది... అయిన అంతటితో పిడిఎస్యు ఉద్యమం ఆగిపోకుండా జార్జి ఇచ్చిన స్ఫూర్తితో అయన లక్ష్యం తో 54 ఏళ్ళు అయిన విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటలు పిడిఎస్యు నిర్వహిస్తూ మునుముందుకు వెళ్తుందని... విద్యార్థులు కూడా ఉద్యమలాల్లోకి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గణేష్, సాయికుమార్, శంకర్, నరేష్, అభిలాష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు ఏజెన్సీ మండలాలకు ఆరు బస్సులేనా

**-సరైన బస్సు రవాణా సౌకర్యం లేక నానావస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రాంతవాసులు**
**-మహబూబాబాద్, నర్సంపేట డిపోలు తక్షణమే బస్సులను పెంచి, ప్రజలకు సరైన రవాణా సౌకర్యం కల్పించాలి**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్14(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ఇరవైనాలుగు గ్రామపంచాయతీలు, అరవైఆరు రెవెన్యూ గ్రామాలు, పద్దెనిమినిది హ్యామ్లెట్ గ్రామాలు ఉన్నాయి. గంగారం మండలంలో పన్నెండు గ్రామ పంచాయతీలు, ఇరవైరెండు రెవెన్యూ గ్రామాలు, తొమ్మిది హ్యామ్లెట్ గ్రామాలు ఉన్నాయి. నర్సంపేట డిపోకు అత్యధిక ఆదాయం చేకూర్చే కొత్తగూడ, గంగారం మండలా ల ప్రయాణికుల పట్ల, ఆర్టీసీ అధికారులు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు ఎందుకో?. మహబూబాబాద్ జిల్లాలోని ఈ రెండు మండలాల్లో కలిపి సుమారు ముప్పై ఆరు గ్రామ పంచాయతీలు, యేనబైఎనిమిది రెవెన్యూ గ్రామాలు, ఇరవైఏడు కు పైగా హ్యామ్లెట్ గ్రామాలు ఉండగా.. కేవలం 6 బస్సులు మాత్రమే నడపడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?ప్రస్తుతం రాంపురం (5), కోనాపురం (5), ఓటాయి (5), ముష్మి (2), జంగాల పల్లి (2), పూనుగొండ్ల (2) ట్రిప్పులు, మహబూబాబాద్ డిపో నాలుగు ట్రిప్పులు కలిపి, మొత్తం కేవలం 25 ట్రిప్పులు మాత్రమే నడుస్తున్నాయి. వేల సంఖ్యలో ఉన్న జనాభా.. విద్యార్థులు, కూలీలు, వ్యాపారులు బస్సులు లేక ప్రైవేటు ప్రయాణాలు చేస్తూ.. ప్రాణాలను పణంగా పెడుతున్నారు. నర్సంపేట వ్యాపారానికి వెన్నెముక



లాంటి ఈ ప్రాంతం నుండి భారీగా ఆదాయం వస్తున్నా, అదనపు బస్సులు కేటాయించకపోవడంపై ఏజెన్సీ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచి, ట్రిప్పుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# సబండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన స్వాప్నికుడు అంబేద్కర్







**-పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

దేవరుప్పుల, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):

సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కొనియాడారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని దేవరుప్పుల చౌరస్తా వద్ద జరిగిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించిన మహనీయుడని ప్రశంసించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా యువత విద్య, చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి, మండల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ఎస్టీ, ఎస్సి, బిసి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా సజ్జన్, ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ గులాం రసూల్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

**-అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత**
**-యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు**
**-అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్-14 ( తెలంగాణ పత్రిక )





రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు.కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ను కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్

- రాజ్యాంగ పరిరక్షణ దేశ పౌరులందరిదీలి
- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

ఆత్మకూర్ ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక):

భారత రాజ్యాంగ నిర్మాత సకలజనుల సౌభ్రాతృత్వం కోరిన మహనీయుడు ప్రపంచంలోని చదువుల తల్లి సరస్వతి సుపుత్రుడు గా భారతదేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీఐ ఆర్.సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి మానవాళికి సర్వ హక్కులు అందించి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు



అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ, మండలిలో తీర్మానం చేసి చట్టబద్ధత కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పంపిస్తే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు హక్కులు పొందకుండా బీజేపీ అడ్డుపడుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్య పాలన కోసం అందించిన రాజ్యాంగం, బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంత పాలనలో బంది కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా అందరిదని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి, పరికరాల వాసు,యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ ముఖ్య నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి, రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి పవిత్ర దళిత సంఘాల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు కొత్త అవకాశాలు
- టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి -- ఉద్యోగాలకు మార్గం
- టీ-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఆధునిక విద్య
- వీ-హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-14 ( తెలంగాణ పత్రిక )

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీ-హబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,వీ-హబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీ-హబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీ-హబ్ పనిచేస్తుందన్నారు. గత రెండేళ్లుగా వీ-హబ్ సీఈఓ సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. టి-ఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలకు టి-ఫైబర్ చేరిందని, త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ఇవి విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పిల్లలు చిన్న వయసులోనే ఏ 1టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు.ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యం కాకపోవడంతో, ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. ఏటీసీ సెంటర్లు, టాస్క్ వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యంతోనే ప్రారంభించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాలంలో మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి సాధించామని, ఇప్పుడు అదే విధంగా కోటీశ్వరులుగా చేస్తామని అన్నారు. ఎస్ హెచ్ జి లకు ఇచ్చే బ్యాంక్ లింకేజ్ రుణాలను సమర్థంగా వినియోగించుకోవాలని



సూచించారు. వీ-హబ్ ద్వారా ఎస్ హెచ్ జి ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మహిళలు ఉత్పత్తి నాణ్యతతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి మరింత పరిజ్ఞానం అందించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ సదుపాయాలను నియోజకవర్గ స్థాయికి విస్తరించనున్నామని చెప్పారు. పెద్దపల్లి మహిళలు సహకరిస్తేనే వీ-హబ్ విజయవంతమవుతుందని, వారిపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు పెద్దపల్లిలో ప్రారంభమైన వీ-హబ్ రేపు రామగుండం, మంథని ప్రాంతాలకు విస్తరించనుందని చెప్పారు. శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏ 1ల్యాబ్ విజయవంతమై, ఇప్పుడు అన్ని పాఠశాలలకు విస్తరించే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఏ విద్య అయినా సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో మంచి ప్యాకింగ్ ఉన్న ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నందున, ఎస్.హెచ్.జి మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు కూడా ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని సూచించారు.టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందన్నారు. లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీ-హబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించామని, గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలపై పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శించారు. సుమారు రూ.3100 కోట్ల పెండింగ్ బకాయిలను వదిలివేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎస్.హెచ్.జి లను బలోపేతం చేస్తూ బస్సులు, సోలార్ ప్లాంట్లు, కుట్టు యంత్రాలు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపార అవకాశాలను మహిళలకు కల్పిస్తోందన్నారు.మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ సరైన బ్రాండింగ్ లోపించిందని, ఆ లోటును వీ-హబ్ తీర్చగలదని పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ మంచి ఫలితాలు ఇస్తోందని, జిల్లా కేంద్రం కావడంతో పెద్దపల్లిలో వీ-హబ్ ఏర్పాటు చేయడం సముచితమన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణలో మొదటి స్థానం సాధించి ఇటీవల అవార్డు పొందిందని, దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ సదుపాయాలు కల్పించాలని మంత్రి కోరారు. ఓపి 200 నుంచి 1000కి పెరిగినట్టు, నెలకు 200



ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా రోగులు పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేసి, 2026 డిసెంబర్ నాటికి కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీ-హబ్ మహిళా సంఘాల (SHG) ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడంలో కూడా వీ-హబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు ఈ వేదిక దోహదం చేస్తుందన్నారు. అదేవిధంగా, ఆరు నెలల క్రితం అడవి శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏ 1ల్యాబ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, తరువాత జిల్లాలోని పాఠశాలలకు విస్తరించామని తెలిపారు. ప్రస్తుతం టి-ఫైబర్‌తో కలిసి మంథని, రామగుండం, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు రోబోటిక్స్, ఏ 1టూల్స్‌పై సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంథని, ముత్తారం మండలాల పాఠశాలల్లో ఏ 1టూల్స్‌ను పాఠ్యాంశంలో భాగంగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మంథనిలో టీ-వర్క్స్, పెద్దపల్లిలో టాస్క్, వీ-హబ్ వంటి సంస్థలు ఏర్పాటు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మరో నెలలో మంథనిలో మరో టాస్క్ కేంద్రం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని, అదే ఉత్సాహాన్ని వీ-హబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. పెద్దపల్లిలో వీ-హబ్‌ను విజయవంతం చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో సుమారు 91 వేల మహిళలు ఉన్నారని, వారు వివిధ రకాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, నూనెలు తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ-హబ్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.రామగుండం పట్టణ ప్రాంతం ఎక్కువగా ఉండడంతో ప్రతి ఇంట్లో చదువుకున్న యువత ఉన్నప్పటికీ నిరుద్యోగం సమస్య ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, ఎస్ హెచ్ జి ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రామగుండంలో జెన్కో కు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 14

దమ్మపేట కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్, బీ, ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సమానత్వం కోసం, అంటరాని తనం రూపు మాపటం కోసం వారు చేసిన చట్టాలు గురించి, వారి ఔన్నత్యాన్ని ప్రతీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో బార్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శ్యామ్ సుధాకర్ , సెక్రటరీ తుమ్మ రాంబాబు , సీనియర్ లాయర్ ఆడమ్స్ , కోశాధికారి తామా.బాలరాజు , మరియు దమ్మపేట న్యాయవాదులైన కాలం.సంధ్యా రాణి , సంజయ్ , ఉదయ్ కుమార్ , అప్పారావు , భవానీ కృష్ణ , దర్గావలి , అరుణ కుమారి , శ్వేత, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి గ్రామం లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక



అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా బోయినిపల్లి మండల్ అంబేద్కర్ సంఘం మండల మాజీ అధ్యక్షులు మల్లారపు చందు బి .కమలాకర్ చంద్రగిరి ప్రేమ్ బూరుగు ప్రవీణ్ అధ్వర్యంలో ఉపసరపంచ్ గోడిసెల తిరుపతి మాజీ సర్పంచులు. జంగ నవ్య సత్యం జగిరి శోబాన్ ఎంపీటీసీలు వంగపల్లి రాజిరెడ్డి పురుషోత్తం రెడ్డి ఏం సి డైరెక్టర్లు అనుపట్ల తిరుపతిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ పర్శ మల్లేశం నాయినిలక్ష్మారెడ్డి కుల సంఘాల నాయకులు కన్నం రఘుపతి గుంటుకు మదు అలువల రాజయ్య జంగ ఓదెలు రవి పర్స రాములు రమేశ్ సుదర్శన్ జాగీరి రామస్వామి రోమాల తిరుపతి కన్నం లచ్చయ్య అరేపల్లి దుర్గయ్య గంగదర మునిందర్ గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్ఈగా టి. వేణుమాధవ్ బాధ్యతల స్వీకారం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈ పదవిలో కొనసాగుతున్న బి. బిక్షపతి ములుగు జిల్లా ఎస్ఈగా బదిలీ కావడంతో, వారి స్థానంలో వేణుమాధవ్ నియమించారు.వేణుమాధవ్ ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉండగా, సిరిసిల్లకు బదిలీపై వచ్చారు. గతంలో జనగామ జిల్లాల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా సేవలందించారు.జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణుమాధవ్ తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

ముధోల్14ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి శాస్త్రవేత్త డాక్టర్ ఆకుల దినేష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి ఎంతో మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. విద్య సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్బీఐ ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ




తెలంగాణ పత్రిక, సూర్యాపేట, ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట లోమంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ బి అనిల్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట రీజినల్ సెక్రెటరీ డి సాయిచరణ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ సెక్రెటరీ వి అనిల్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో మజ్జిగ మంచినీళ్ల ప్యాకెట్ల పంపిణీ అంత ముందు స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో వచ్చిన వారందరికీ ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట రీజియన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని కే లత లాంచనంగా ప్రారంభించి మజ్జిగ, మంచినీళ్లు ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ విధంగా ఎస్ సి ఎస్ టి ఎస్ బి ఐ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట రీజియన్ వారు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం హర్షనీయమని, అభినందించదగ్గ విషయమని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు ఎస్బిఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున చేపట్టనున్నట్లు సూర్యాపేట రీజినల్ సెక్రటరీ డి సాయి చరణ్ వెల్లడించారు.

# అంబేద్కర్ అందరివాడు

-కడవెండిలో ఘనంగా 135వ జయంతి వేడుకలు



దేవరుప్పుల, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి చెందిన వాడు కాదని, ఆయన అందరివాడని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కత్తుల సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని కడవెండిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సుధాకర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త అని, ఆయన నిర్మించిన రాజ్యాంగం దేశానికే గర్వకారణమని కొనియాడారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, మాజీ సర్పంచ్ కొమురయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గూడూరు గ్రామ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్14(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు, మరిమిట్ట, గుండెంగ పలు గ్రామ పంచాయతీలలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఆమహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి పూలతో ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్. ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి సంపత్, మండల నాయకులు ఓర్సు బిక్షమయ్య, గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మధు నాయుడు, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కేవలం కుల నాయకుడు కాదు సమాజ మార్గదర్శి

-అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన దళిత ప్రజా సంఘాల నాయకులు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:





మండల కేంద్రంలో డా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ. మాట్లాడుతూ అంబేద్కర్‌ను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సరైనది కాదన్నారు. అంబేద్కర్ అంటే రాజ్యాంగం మాత్రమే కాదు, సమానత్వం హక్కులు న్యాయం అనే భావజాలం" మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, 8 గంటల పని విధానం అని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటానికి కూడా అంబేద్కర్ ఆలోచనలే కారణశీ. అంబేద్కర్ అన్ని వర్గాల నాయకుడు. రాజ్యాంగంపై పూర్తి అవగాహన అవసరం.. విద్యలో రాజ్యాంగం తప్పనిసరి చేయాలి. గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేయాలి.సమానత్వ సమాజం లక్ష్యం..8వ, 9వ తరగతి నుంచే రాజ్యాంగ పాఠాలు చేర్చాలి.. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలి.. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంచాలి.. "అంబేద్కర్‌ను చిన్నగా చూడాలంటే చిన్నదయ్యేది ఆయన కాదు .మన ఆలోచన" సమాజానికి శాశ్వత దీప్తి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కేవలం ఒక కుల నాయకుడిగా చూడటం తగదని స్పష్టం చేశారు."అంబేద్కర్ కులానికి మాత్రమే నాయకుడు కాదు, సమాజానికే మార్గదర్శి" అని పేర్కొన్నారు. అంబేద్కర్ అంటే కేవలం రాజ్యాంగం మాత్రమే అని భావిస్తే, మనం భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. దళితుల కోసం పోరాటం చేసినప్పుడు అది ఒక వర్గ సమస్య కాదని, ప్రతి మహిళ సమస్యగా భావించాలన్నారు. అలాగే కార్మికుల కోసం నిలబడినప్పుడు అది కుల సమస్య కాదని, ప్రతి శ్రామికుడి హక్కుల కోసం పోరాటమని వివరించారు. అంబేద్కర్ ఆలోచనలు దేశ ఆర్థిక బలం అంబేద్కర్ ప్రవేశపెట్టిన సమానత్వం, ప్రాపర్టీ హక్కులు, 8 గంటల పని విధానం, కనీస వేతనాలు వంటి అంశాలు దేశంలోని ప్రతి పౌరుడికి వర్తించేలా ఉన్నాయని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడటానికి అంబేద్కర్ ఆలోచనలే పునాది అని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధానాలు, కరెన్సీ నియంత్రణ వంటి అంశాలు కూడా ఆయన రచనల ప్రభావంతోనే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అంబేద్కర్‌ను చిన్నచూపు చూడొద్దు అంబేద్కర్ వంటి మహానేతను చిన్నగా చూపించాలని ప్రయత్నిస్తే, చిన్నదవేది ఆయన వ్యక్తిత్వం కాదని, మన ఆలోచనలేనని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. విద్యలో రాజ్యాంగం తప్పనిసరి చేయాలి పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు భారత రాజ్యాంగం, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. 8వ, 9వ తరగతుల నుంచే రాజ్యాంగ అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే, తప్పులు చేయకుండా సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధికి పిలుపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోడల్ స్కూల్స్, గురుకులాల విస్తరణ ద్వారా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణపై నిలిచినవని, ఆయన మార్గంలో నడవడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు వేల్పుల సమ్మక్క. మదరీ పద్మ. ఉద్యోగుల సంఘం నాయకులు గంపల నర్సయ్య. బీసీ సంఘం నాయకురాలు గికురు భాగ్య. మాల మహానాడు నాయకులు గద్దల సత్యం. మదరీ నర్సింగరావు. షానపూరి రామకృష్ణ. దాసరి కృష్ణ. కర్రి రవి కుమార్.తదితరులు పాల్గొన్నారు.


## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

-చందానగర్‌లో విగ్రహానికి నివాళులు
అన్నదానంతో సేవా స్ఫూర్తి చాటిన యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేర్లింగంపల్లిఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యంగా పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ గారి చూపిన మార్గం సామాజిక న్యాయానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి పునాది అని తెలిపారు. యువత ఆయన ఆలోచనలను అవలంబించి సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు భోజనం పంపిణీ చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది..





# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 14.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ,పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో ,తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ ఏడీ తాతారావు,ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు భారతదేశ ప్రజల సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పై ప్రతిబింబిస్తాయని అన్నారు. ఆయన కృషి తోటే దేశ పౌరులకు భారత రాజ్యాంగం రూపంలో సమాన హక్కులు లభించాయని, దళితులు, పేదలు, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా చేసుకొని వారి జీవితాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న నిర్వహించుకుంటామని, జయంతి వేడుకలు పండుగ మాత్రమే కాదని సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన రోజుగా చూడాలని, దేశ పౌరులు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

# 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పోలీసులు నోటీసులు జారీ చేసిన ఫలితం శూన్యం.. తీరు మారని రైతాంగం

-వల్బాపూర్- నర్సింగాపూర్ గ్రామాల మధ్య రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న...

-మూడేళ్లుగా చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 14( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ - వల్బాపూర్ గ్రామాల మధ్య రైతు సోదరులు కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారిపై మొక్కజొన్న, వరి ధాన్యం ఆరబోస్తూ, పోలీసులు రైతులకు అవగాహన కల్పించిన, నోటీసులు జారీ చేసిన పట్టించుకోకపోవడం ప్రయాణికులను, వాహనదారులను రాత్రి సమయంలో తీవ్ర ఇక్కట్లను గురి చేయడం చర్చనీయా అంశంగా మారింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం కోట్ల వ్యయంతో పారదర్శకంగా చేపట్టి, ప్రయాణికులు సురక్షిత గమ్యానికి చేరే విధంగా రోడ్ల నిర్మాణం చేపడుతూ, రోడ్ల భద్రత



నియమాలు పాటిస్తూ, రోడ్లను నిర్మిస్తుంటే రైతు సోదరులు గత మూడు సంవత్సరాలుగా రెండు గ్రామాల మధ్య రోడ్డును ఆక్రమిస్తూ, ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగినా రైతులకు పోలీసులు అవగాహన కల్పించిన రైతు సోదరులు తమ ఇష్టా రాజ్యాంగ రోడ్లను అక్రమిస్తూ, వాహనదారులకు, ప్రయాణికులకు ప్రమాద హేతువులుగా మారుతున్నారు. ఇటీవలే పోలీస్



యంత్రాంగం అవగాహన కల్పిస్తూ, నోటీసులు జారీ చేసిన రైతుల తీరు మారలేదు. జిల్లా అధికారులు, మండల అధికారులు వెంటనే మేల్కొని రోడ్లపై విచక్షణ రహితంగా తమ ధాన్యాలను అరబోస్తున్న రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు, ప్రయాణికులకు సహకరించాలని కోరుతున్నారు.

# జీవితం ఒక్కసారే దక్కే అవకాశం... దాన్ని తప్పు దారుల్లో నడిచి వృథా చేసుకోవద్దు

-డ్రగ్స్ మాయలో పడొద్దు... లక్ష్యాల వైపు నడవండి

-గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వర్స వినయ్ కుమార్ పిలుపు...!

-డ్రగ్స్, చెడు వ్యసనాలపై గిరిజన బాలుర స్పోర్ట్స్ స్కూల్ లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు

-విద్యార్థుల్లో చైతన్యం నింపిన సదస్సు

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్14(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలోని గిరిజన బాలుర స్పోర్ట్స్ స్కూల్ లో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ ఆదేశానుసరం నిర్వహించిన అవగాహన సదస్సులో, గూడూరు సీఐ వర్స వినయ్ కుమార్, గంగారం ఎస్సై రవికుమార్ లు పాల్గొని, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్లు, డ్రగ్స్, మొబైల్ వ్యసనం వంటి సమస్యలు భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ... మొదట సరదాగా మొదలయ్యే చిన్న అలవాటు...తర్వాత జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది. కొన్ని నిమిషాల ఆనందం కోసం తీసుకునే నిర్ణయం... జీవితాంతం బాధను మిగులుస్తుందని విద్యార్థులను హెచ్చరించారు. డ్రగ్స్ వంటి వ్యసనాలు వ్యక్తి గత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. అలాగే మొబైల్, సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల



విద్యార్థులు తమ లక్ష్యాల నుంచి దూరం అవుతున్నారని సూచించారు. విద్యార్థులు తమ జీవితానికి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు... మీ చేతుల్లోనే ఉన్నాయి. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం... వారి కలలను నిలబెట్టాలని భావోద్వేగంగా అన్నారు. కెరీర్ గైడెన్స్‌లో భాగంగా పోలీస్, సైన్యం, క్రీడలు, సివిల్ సర్వీసెస్ తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించారు. కష్టపడి పనిచేసే తత్వం, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని, ఫెయిల్యూర్ అంటే ఓటమి కాదు... అది నేర్చుకునే పాఠం. ఈరోజు మీరు వేసే ప్రతి అడుగు... రేపటి మీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది. చెడు అలవాట్లకు 'నో' చెప్పండి. మీ కలలకు 'యెస్' చెప్పండి" అని పిలుపునిచ్చారు.

# ఐలేని రాజుకు ఘన సన్మానం

-అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్కారం

కామారెడ్డి , ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ, అతి తక్కువ కాలంలోనే జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ విలేకరి ఐలేని రాజుకు అరుదైన గౌరవం దక్కింది. సమాజ సేవలో, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తున్న ఆయనను అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఘనంగా సన్మానించింది. కామారెడ్డిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో, బోర్డు చైర్మన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , అలాగే సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఐలేని రాజు చేస్తున్న సామాజిక కృషిని, ఆయన నిర్భయ జర్నలిజాన్ని కొనియాడుతూ వారు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు మాట్లాడుతూ... "సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ, సామాన్యుడి గొంతుకగా నిలుస్తున్న ఐలేని రాజు వంటి విలేకరులు నేటి సమాజానికి ఎంతో అవసరం. ఆయన పత్రికా వృత్తి పట్ల చూపిస్తున్న నిబద్ధత అభినందనీయం," అని పేర్కొన్నారు.



తన సేవలను గుర్తించి సత్కరించినందుకు ఐలేని రాజు బృందానికి మరియు ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి మరిన్ని కథనాలతో ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు ప్రతినిధులు పాల్గొని ఐలేని రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

## ఖాజాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలస్వామి మాట్లాడుతూ, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసా గిస్తూ అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి ఉపసర్పంచ్ పెద్ద అక్బర్ నాయకులు తిగుళ్ల బిక్షపతి దేవేందర్ అంబేద్కర్ సంఘం సభ్యులు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



దేవరుప్పుల, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షులు పడమటింటి నరసింహ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, టెంకాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 16న జరిగే మండల స్థాయి సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తేది 16-04-2026 న నిర్వహించబడనున్న మండల స్థాయి సమావేశాల సంసిద్ధతపై జిల్లా కలెక్టర్, కామారెడ్డి ఆశిష్ సాంగ్వాన్ , అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్, సీఈవో జడ్పీ చందర్ సిపిఓరఘునందన్ లతో మంగళవారం తన క్యాంప్ కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తగు సూచనలు చేస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తగు చర్యలు తీసుకొని సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్య కార్య నిర్వహణ అధికారి సమావేశాల నిర్వహణను పర్యవేక్షించి, తదుపరి నివేదికలను సేకరించి జిల్లా స్థాయి నివేదికను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులను ఈ సమావేశాల నిర్వహణకు నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంబేద్కర్ కీర్తి అజరామరం -అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డా. అంబేద్కర్ అని అన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన విశ్వమానవుడు అంబేద్కర్ అని కొనియాడారు. సబ్బండ వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన సమ సమాజ స్వాప్నికుడు అంబేద్కర్ పేర్కొన్నారు.భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహామేధావి అంబేద్కర్ అని, ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గం సుగమం చేసిన దార్శనికుడని వివరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన బోధనలు, ఆశయాలు, విలువలను భావితరాలకు అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర నాయకులు బత్తిని అనిల్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి బోయిన్‌పల్లి మండల ఇంచార్జి బోయిని వేణు యాదవ్, దళిత సంఘాల జిల్లా నాయకులు ఎడపల్లి వంశీ, బీసీ రాజ్యాధికార సమితి నాయకులు తాళ్లపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు బాధపడొద్దు

-రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి

ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక)



ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహానికి గురై కృంగిపోవద్దని ఓటమి గెలుపుకు నాంది అని మంచి మంచి మేధావులు మొదట ఓడిపోయాకే తరువాత గెలిచారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ బాగా చదివి సప్లిమెంట్ వ్రాయాలని కోరారు జీవితంలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని గెలిస్తే ఉత్సాహం ఓడితే నిరుత్సాహం పడద్దని తెలిపారు మంచి మంచి శాస్త్రవేత్తలు మొదట ఓడిపోయారని తర్వాతే గెలిచారని ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించాలని సూచించారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా కర్షక్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం విజయవంతం



కామారెడ్డి , ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవియఫ్) కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం జిల్లా కేంద్రంలోని కర్షక్ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు నిరంతర రక్తదానం ఎంతో అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన దాతలకు కలెక్టర్ స్వయంగా సర్టిఫికెట్‌లు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్,ఐవియఫ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 14 :(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ, జయంతి కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గ్రామంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేపట్టారు.ఈకార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు హాజరై నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జై భీమ్ .. జై అంబేద్కర్ నినాదాలతో సంస్థాన్ పాపన్నపేట మారుమోగింది. తహశీల్దార్ కార్యాలయం సమీపన ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు గురుమూర్తి గౌడ్,ఆకుల శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం, సర్పంచులు దండెం సుశీల దుర్గయ్య,శ్రీను,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు .. దన్ బాబు, బాచారం బాబు, ఎర్రోళ్ల రాజు, ప్రశాంత్, నీరుడి ప్రదీప్ కుమార్,హరీష్, కుంటిగారి శివ, రాజు తదితరులు పాల్గొన్నారు .

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 14 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డిజిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా వివరిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు , పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా చర్చించారు.అలాగే, డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు. అనంతరం కైలాస్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ గిరి, తహసీల్దార్ హిమభిందు మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి వివిధ శాఖల అధికారులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

-ఆనందాన్ని వ్యక్తపరిచిన అంగన్వాడి టీచర్లు..

హుజురాబాద్/ వీణవంక ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక).





హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాలలో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు కేసీ క్యాంపు లో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్ల సేవలు అభినందనీయమని, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, ప్రీ స్కూల్ పిల్లలు ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నారని, అంగన్వాడీ టీచర్లు గ్రామ గ్రామాన సేవలంచడంలో పారదర్శకతను కలిగి ఉండాలని, గ్రామాలలో సేవ చేయడం వరమని, మహిళలకు మాతృత్వం ఓ వరమని, గత ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా సేవలందిస్తూ, పాలు, గుడ్లు, సంపూర్ణ ఆహారం, బాలామృతం, కురుకురేలు లబ్ధిదారులకు సేవలు అందిస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆన్లైన్ సేవల కొరకు గతంలో కెసిఆర్ అందజేయడం జరిగిందని, చాలా రోజుల తర్వాత స్మార్ట్ ఫోన్లు ఇప్పుడు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిడిపిఓ సుగుణ, సెక్టర్ సూపర్వైజర్లు, ఆఫీస్ సిబ్బంది, హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ఇష్టారాజ్యం

-రైతులకు విద్యుత్ , లో ఓల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు,
-కాలిన ట్రాన్స్ఫార్మర్...
-నెలలు గడిచిన కొత్తది బిగించని అధికారులు......
-అధికారుల నిర్లక్ష్యానికి యాసంగి పంటలు ఎండ పాలు.....
-సాంక్షన్ లేకుండా రైతుకు ఎల్టి లైన్...
-అంతా అధికారుల కనుసన్నుల్లోనే...

నర్సంపేట ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక





ముఖ్యంగా యాసంగిలో, తరచూ విద్యుత్ సరఫరా ఆగిపోవడం వల్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. పాత నిబంధనల ప్రకారం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటులో ఆలస్యం పంటల ఎండిపోవడానికి కారణమయింది. దుగ్గొండి మండలం రేకంపల్లి సబ్ స్టేషన్ సంబంధించిన, విద్యుత్ అధికారుల ఇష్టారాజ్యం, ఎండిన పంట పొలాలు. వివరాల్లోకి వెళితే దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు: ఓల్టేజీ 16 కె.వి ట్రాన్స్ఫార్మర్ 3 బావులకు మాత్రమే పని చేస్తుంది. కానీ విద్యుత్ అధికారులు డబ్బులకు అశపడి మూడు బావులకు నడవవలసిన 16 కెవి ట్రాన్స్ఫార్మర్ మరో మూడు కొత్త బావులకు కలెక్షన్ ఇచ్చారు, ఆరు బావులకు సాంక్షన్ ఇచ్చారు ,అదే కాకుండా అదనంగా రెండు బావులకు సాంక్షన్ లేకుండానే బోరుబావులకు ఏకంగా కరెంటు లైన్ గుంజారు. వీటితో మొత్తం ఎనిమిది బావులు కావడం వలన లో వోల్టేజి సమస్య కారణంగా విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్. పలు దఫాలుగా కాలిపోయింది. దానితోపాటు రైతుల మోటార్లు కూడా చాలాసార్లు కాలాయి.3 బావులకు పనిచేయవలసిన ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ అధికారుల వింత పొకడ వలన 8 బావులకు కలెక్షన్ ఇచ్చి పాత రైతులను హరి గోస పెడుతున్నారు. తరచూ ట్రాన్స్ఫార్మర్ లో వోల్టేజ్ కారణంగా ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి నెలలు గడిచిన కొత్తది బిగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులు, విద్యుత్ అధికారుల వలన రైతన్నలు సాగుచేసిన పంట పొలాలు తమ కళ్ళముందే ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో రైతన్నలు, ఏమి పట్టనట్టుగా విద్యుత్ అధికారులు, ఇటువంటి విద్యుత్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## తోపుచర్ల లో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

మాడ్గులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 14:(తెలంగాణ పత్రిక):-




మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక జాతికి ఒక మతానికి సంబంధించిన వ్యక్తి కాదని విశ్వ విఖ్యాతి పొందిన భారత జాతి ప్రజలందరి దిక్సూచి అంబేద్కర్అనికొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాస్ సతీష్ కుమార్, గ్రామపంచాయితీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ- చంటి, గ్రామ కార్యదర్శి నరేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, టిడిపి మండల అధ్యక్షుడు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ వల్లపుదాసు యాకోబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గౌని.నిరంజన్, ఉపసర్పంచ్ వల్లెపు. నరేష్, నాయకులు వల్లపుదాసు జనార్దన్, బొప్పని శ్రీనివాస్ రాచూరి ఆంజనేయులు, పాల్వాయి శ్రీనివాస్, వల్లపుదాసు వెంకటయ్య, వల్లపుదాసు,శ్రీకాంత్, కసిరెడ్డి బిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.